క్లుప్తంగా

అభివృద్ధిపై ప్రచారం చేయండి

కల్లూరు రూరల్: మండలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా విస్తృత ప్రచారం చేయాలని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కోరారు. బుధవారం కల్లూరులో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతు బంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, దళితబంధు, సీఎంఆర్ఎఫ్ తదితర సంక్షేమ పథకాలు గ్రామాల్లో ప్రజలకు వివరించాలన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాలెపు రామారావు, ఎంపీపీ బీరవెల్లి రఘు, జెడ్పీటీసీ అజయ్‌కుమార్, రఘు, జడ్పీకోఆప్షన్ సభ్యుడు ఇస్మాయిల్, నాయకులు వెంకటేశ్వరరావు, మేకలకృష్ణ, లక్ష్మణరావు, వెంకటరత్నం, పులువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పోడు సాగుదారులకు పట్టాలివ్వాలి

తల్లాడ: పోడు సాగు చేసుకుంటున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం డిప్యూటీ తహసీల్దార్ వనజకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా కమిటీ సభ్యుడు లాల్‌మియా మాట్లాడుతూ.. పోడు సాగుదారులందరికీ పట్టాలిస్తామని చెప్పి కేసీఆర్ ప్రభుత్వం కొంత మందికే పట్టాలిచ్చి చేతులు దులుపుకుందన్నారు. పోడు సాగుదారులకు రైతుబంధు వర్తింప జేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కొండె వెంకటేశ్వర్లు, డి.సత్యం, జి.పుల్లమ్మ, సీహెచ్.రావేలు, మరియమ్మ పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి



వినతిపత్రం అందిస్తున్న దివ్యాంగులు

వైరా: వైరాలోని వికలాంగుల జాతీయ హక్కుల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం తహసీల్దార్ వి.జగదీశ్వర ప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు దోబ్‌వాస్ నాగరాజు మాట్లాడుతూ.. దివ్యాంగులు గత మూడేళ్లుగా ఇళ్ల స్థలాల కోసం తహసీల్ చుట్టూ తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. మండలంలో 18 మంది దివ్యాంగులను అర్హులుగా గుర్తించినా స్థలాలు మంజూరు చేయలేదన్నారు. ఈ విషయంపై తహసీల్దార్ స్పందించి వారం రోజులలో సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షురాలు అంజలి, కనకాంబరం, సుజాత, లక్ష్మణ్, ఏసుమణి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం..

సత్తుపల్లిటౌన్: పట్టణంలోని వెంకటేశ్వరటాకీస్‌రోడ్‌కు చెందిన ఓలేటి విక్రమ్ కుమార్తె ఓలేటి రమ్య బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించింది. నిరుపేద కుటుంబం కావటంతో ఆరు సంవత్సరాల పాటు సంవత్సరానికి రూ.6వేలు చొప్పున రూ.36వేలు ఆర్థిక సాయం అందించనున్నట్లు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్, డాక్టర్ రాగమయి ప్రకటించారు. స్థానిక ఆషా ఎమర్జెన్సీ ఆస్పత్రిలో బుధవారం రమ్యను సత్కరించి రూ.6 వేలు నగదు అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, కమల్‌పాషా, రాకేష్, అప్పారావు, ధనుంజయ్, సుబ్బారెడ్డి, ప్రసాద్‌రావు, యూనిస్, ఫక్రుద్దీన్, వెంకటేశ్వరరావు, గణేష్, మణి, దిలీప్ పాల్గొన్నారు.

అన్నదానం.. మహాదానం

తల్లాడ: తల్లాడలో అంబేడ్కర్ కమ్యూనిటీ హాల్ సాధన కమిటీ ఆధ్వర్యంలో బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దీనిని తల్లాడ ఎస్సై సురేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. అన్ని దానాల్లో కంటే గొప్పది అన్నదానమన్నారు. కార్యక్రమంలో మోదుగు ఆశీర్వాదం, విశ్వేశ్వరరావు, తిమోతి, కాంపల్లి రాము, మేడి బసవయ్య, యేసు, వెంకటేశ్వర్లు, ప్రసాద్ పాల్గొన్నారు.

ఫిజియోథెరపీ సేవలు వినియోగించుకోవాలి

చింతకాని: దివ్యాంగ పిల్లల కోసం నిర్వహించే ఫిజియోథెరపీ సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఫిజియోథెరపీ వైద్యురాలు వల్లూరి వసంత తెలిపారు. మండలంలోని లచ్చగూడెం ఉన్నత పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర సమగ్ర శిక్ష అభియాన్ సహకారంతో మండల విద్యాశాఖాధికారి పర్యవేక్షణలో 18 సంవత్సరాలు నిండిన దివ్యాంగులకు ఫిజియోథెరపీ నిర్వహించారు. కార్యక్రమంలో ఐఈఆర్పీలు కేఎస్ కృష్ణారావు, భూక్యా దస్లీ, భవిత కేంద్రం సంరక్షురాలు లలితకుమారి పాల్గొన్నారు.

చిన్నారులకు అక్షరాభ్యాసం

ఏన్కూరు: మండలంలోని జన్నారం అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు. 11 మంది పిల్లలచే అక్షరాలను దిద్దించారు. కార్యక్రమంలో సర్పంచ్ ధరావత్ పద్మ, పంచాయతీ కార్యదర్శి బాలాజీ, ప్రధానోపాధ్యాయుడు ఫ్రాన్సిస్, అంగన్‌వాడీ టీచర్ సరస్వతి, రత్నకుమారి పాల్గొన్నారు.

ఇంకెన్నేళ్లు పడుతుందో..?

- నిరుపయోగంగా స్త్రీ శక్తి భవనం
- అసంపూర్తిగా నిర్మాణ పనులు
- బీసీ వసతి గృహంలో ఐకేపీ కార్యాలయం
- ఇబ్బందుల్లో పొదుపు సంఘాల సభ్యులు



నిరుపయోగంగా ఉన్న చింతకాని స్త్రీ శక్తి నూతన భవనం

చింతకాని: మండల కేంద్రంలో లక్షలు వెచ్చించి చేపట్టిన స్త్రీ శక్తి భవన నిర్మాణం నిరుపయోగంగా ఉంది. పొదుపు సంఘాల సభ్యుల అవసరాల కోసం నిర్మిస్తున్న ఈ భవనం నిర్మాణ పనులు.. నిధుల కొరతతో అసంపూర్తిగా నిలిచిపోయాయి. ఇవి ఎప్పుడు పూర్తవుతాయో కూడా తెలియటం లేదు.

ప్రారంభించకుండానే శిథిలం..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్న కిరణ్‌కుమార్‌రెడ్డి నూతన స్త్రీ శక్తి భవన నిర్మాణానికి సుమారు 11 ఏళ్ల క్రితం శంకుస్థాపన చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద రూ.25 లక్షల వ్యయంతో ఈ భవన నిర్మాణ పనులను ప్రారంభించారు. నిర్మాణ పనులు చేపట్టిన కాంట్రాక్టర్ సకాలంలో పనులు పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించటంతో వ్యయం అధికమై నిధులు సరిపడక పనులు నిలిపివేశారు. దీంతో ఈ భవనం ప్రారంభించకుండానే శిథిలమైపోవడంతో సమాఖ్య సభ్యులు ఆవేదన చెందుతున్నారు. దీనిపై శ్రద్ధ వహించాల్సిన అధికారులు సరిగా పట్టించుకోకపోవడంతోనే ఇది ఇలా మిగిలిపోయిందని మండల సమాఖ్య సభ్యులు ఆరోపిస్తున్నారు.

బీసీ వసతి గృహంలో కార్యాలయం..

చింతకాని ఇందిరా క్రాంతి పథం కార్యాలయం ప్రస్తుతం మండల కేంద్రంలో ఉన్నటువంటి బీసీ వసతి గృహంలో కొనసాగుతుంది. మండల వ్యాప్తంగా ఉన్న 1,294 పొదుపు సంఘాల్లో మొత్తం 13,102 మంది సభ్యులు ఉన్నారు. ఈ వసతి గృహం చింతకాని గ్రామ చివరన ఉండటంతో పొదుపు సంఘాల సభ్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సమాఖ్య సభ్యులు తెలిపారు.

ఇబ్బందికరంగా సదస్సులు, సమావేశాలు..

ఇచట కార్యాలయానికి సంబంధించిన బీరువాలు, కంప్యూటర్లు, ఇతర సామగ్రిని ఉంచటంతో కార్యాలయంలో నిర్వహించే సమావేశాలు, సదస్సులకు ఇబ్బందికరంగా ఉందని పొదుపు సంఘ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నూతన భవనం మంజూరైనప్పటికీ ఇబ్బందులు తప్పడంలేదన్నారు. కావున అధికారులు స్పందించి ఈ భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ఉపయోగంలోకి తీసుకురావాలని సంఘాల సభ్యులు కోరుతున్నారు.

పనులు ప్రారంభిస్తాం..



మిగిలిపోయిన స్త్రీ శక్తి భవన నిర్మాణ పనుల కోసం అదనంగా జెడ్పీ నిధులు రూ.5 లక్షలు మంజూరయ్యాయి. స్థానిక గ్రామ సర్పంచ్ తీర్మానం ఇస్తే మంజూరైన నిధులతో వెంటనే పనులను ప్రారంభించి త్వరితగతిన నిర్మాణం పూర్తి చేస్తాం. ఇప్పటి వరకు మంజూరైన రూ.32 లక్షలతో పనులు పూర్తి చేశాం.
– సీహెచ్.రాంబాబు, మండల ఇన్‌చార్జ్ ఏఈ, చింతకాని

ఇబ్బందులు తొలగించాలి..



నిరుపయోగంగా ఉన్నటువంటి స్త్రీ శక్తి భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి పొదుపు సంఘాల సభ్యుల ఇబ్బందులను తొలగించాలి. ఈ భవన నిర్మాణ పనులు పూర్తి కాకపోవటంతో బీసీ వసతి గృహంలో ఐకేపీ కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. ఇచట ఇబ్బందిగా ఉంది.
– అరికొట్ల సుజాత, శ్రీ చెన్నకేశవ మహిళా మండల సమాఖ్య అధ్యక్షురాలు, చింతకాని

ఉన్నత శిఖరాలు అధిరోహించాలి



కల్లూరు: విద్యార్థినికి స్కూల్‌కిట్ అందిస్తున్న ఎమ్మెల్యే వెంకటవీరయ్య

కల్లూరు: విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తెలిపారు. బుధవారం కల్లూరు పోలీస్ స్టేషన్‌లో సత్తుపల్లి రూరల్ సీఐ హనూక్ ఆధ్వర్యంలో కల్లూరు, ఏన్కూరు, పెనుబల్లి, వేంసూరు మండలాల్లోని 100 మంది పేద విద్యార్థులకు స్కూల్ కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు సీఐ హనూక్ స్కూల్ బ్యాగులు, నోట్ పుస్తకాలు, జామెంట్రీ బాక్సులు, పెన్నులు, పెన్సిళ్లు తదితర కిట్లు అందజేయడం అభినందనీయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు – మన బడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలలకు సకల సౌకర్యాలు కల్పిస్తుందన్నారు. అనంతరం కల్లూరు ఏసీపీ రామానుజం మాట్లాడుతూ.. పాఠశాలల్లో విద్యార్థులకు చదువుతో పాటు సంస్కారం నేర్పించాలన్నారు. కార్యక్రమంలో కల్లూరు, పెనుబల్లి ఎంపీపీలు బీరవల్లి రఘు, లక్కినేని అలేఖ్య, జెడ్పీటీసీ అజయ్‌కుమార్, చెక్కిలాల మోహన్‌రావు, ఎంపీడీఓ రవికుమార్, నాయకులు డాక్టర్ లక్కినేని రఘు, పాలెపు రామారావు, కనగాల వెంకట్రావ్, బోబోలు లక్ష్మణ్‌రావు, ఎండీ ఇస్మాయిల్, కాటమనేని వెంకటేశ్వరరావు, కల్లూరు, ఏన్కూరు, పెనుబల్లి, వేంసూరు ఎస్సైలు పూదరి రఘు, రవి, జి.సూరజ్, వీర ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌పుస్తకాలు పంపిణీ..

మధిర: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్యను అందించటం జరుగుతుందని సిద్ధినేనిగూడెం గ్రామ సర్పంచ్ వేమిరెడ్డి పెద్దనాగిరెడ్డి అన్నారు. మండలంలోని మర్లపాడు ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం ప్రభుత్వం అందిస్తున్న నోటు పుస్తకాలు, ఏకరూప దుస్తులను బుధవారం ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోట వెంకట్, ఎస్ఎంసీ చైర్మన్ సాగి పెద్ద కనకారావు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఏడుకొండల రామారావు తదితరులు పాల్గొన్నారు.

బస్వాపురం ప్రాథమిక పాఠశాలలో..

చింతకాని: మండలంలోని బస్వాపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను బుధవారం బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు వెంకటరామయ్య అందజేశారు. విద్యార్థులకు స్కూల్‌కిట్లను అందించిన వెంకటరామయ్యకు గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటేశ్వరరావు, గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నిరవధిక సమ్మెను జయప్రదం చేయండి



మధిర: ఎంపీడీఓ సీలార్ సాహెబ్‌కు వినతిపత్రం అందజేస్తున్న జీపీ కార్మికులు



వైరారూరల్: పోస్టర్లు ఆవిష్కరిస్తున్న జీపీ కార్మికులు

మధిర/కల్లూరు/వైరారూరల్/చింతకాని: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జూలై 6 నుంచి జరిగే గ్రామ పంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మెను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు షేక్.లాల్‌మీయా ఖమ్మంపాటి పుల్లారావు, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు అమర్లపూడి అప్పారావు, సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యుడు శీలం నరసింహారావు అన్నారు. బుధవారం కల్లూరు మేజర్ గ్రామ పంచాయతీ, చింతకానిలోని నగులవంచ జీపీ, వైరాలోని సిరిపురం జీపీ ఆవరణలో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జీపీ కార్మికులకు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, చట్టబద్ధమైన హక్కులు, సౌకర్యాలు కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్మికుల సంఘం నాయకులు ఊడల కృష్ణ, ఎస్‌డీ వజీర్‌మియా, లక్కినేని ప్రవీణ్, చింతపల్లి శ్రీను, కె.వెంకటయ్య, కె.సుధాకర్, రావూరు లక్ష్మీ, మోదుగు సీతమ్మ, వేల్పుల కృష్ణవేణి, సంగెపు వెంకటమ్మ, ఆజ్మీరా రాంబాబు, నల్లగట్ల వెంకటేశ్వర్లు, యశోద, రాజ్‌కుమార్, పద్మ, నరేష్, కొండలరావు, వెంకటేశ్వర్లు, తిరుపతిరావు, మహేష్, నాగుల్ మీరా, ఖాజావలి, సీఐటీయూ మండల కన్వీనర్ పడకంటి మురళి, కార్మికులు రామకృష్ణారెడ్డి, చింతల శేషగిరిరావు, పుల్లయ్య, విక్రమ్ పాల్గొన్నారు.

'సమ్మె'కు ఐఎఫ్‌టీయూ సంఘీభావం..

తల్లాడ: జీపీ కార్మికులు చేపట్టనున్న సమ్మెకు ఐఎఫ్‌టీయూ మద్దతిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు డి.శ్రీనివాసరావు బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. పంచాయతీ వర్కర్ల సమస్యలు పరిష్కరించే వరకు వారు చేపట్టే ఆందోళనలో తాము పాల్గొంటామన్నారు.

క్రీడా పాఠశాలల ఎంపికలు



కల్లూరు: విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

కల్లూరు: మండలంలోని కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి క్రీడా పాఠశాల ఎంపికలు ఉత్సాహంగా కొనసాగాయని ఎంఈఓ దామోదర ప్రసాద్ తెలిపారు. బుధవారం నిర్వహించిన ఈ పోటీలకు అన్ని మండలాల నుంచి 4,5 తరగతుల బాలబాలికలు 27 మంది పాల్గొనగా, వీరిలో 19 మంది ప్రతిభ చూపి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికైయ్యారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రమేష్, వ్యాయామ దర్శకులు తప్పిట లక్ష్మీనరసయ్య, పీవీవీ సత్యనారాయణరెడ్డి, వ్యాయమ ఉపాధ్యాయులు కె.విజయ్‌కుమారి, కంద్రాతి రాధాకృష్ణ, రజిత, దుర్గారావు, పసుపులేటి వీరరాఘవయ్యలు పాల్గొన్నారు.

ముదిగొండ: మండలంలోని అన్ని ప్రైమరీ స్కూల్స్ నుంచి 4,5 తరగతులు చదువుతున్న 113మంది హాజరైన విద్యార్థులకు 9 రకాల క్రీడలను నిర్వహించినట్లు మేడేపల్లి ప్రధానోపాధ్యాయురాలు కొనకండ్ల లక్ష్మి బుధవారం తెలిపారు. 4 మంది విద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికై య్యారు. కార్యక్రమంలో సర్పంచ్ రమేష్, ఎంపీపీ హరిప్రసాద్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కష్టాలను ఎదుర్కొంటేనే విజయం



నాగళ్ల శివను సత్కరిస్తున్న కలెక్టర్ గౌతమ్

ఖమ్మం వైద్యవిభాగం: జీవితంలో ఎదురయ్యే కష్టాలను ధైర్యంగా ఎదుర్కొంటూ ముందుకు సాగితేనే విజయం వరిస్తుందని కలెక్టర్ వీ.పీ.గౌతమ్ తెలిపారు. అమెరికాలోని ఓహియో యూనివర్సిటీలో ఎంఎస్ సీటు సాధించిన కల్లూరు మండలం యజ్ఞ నారాయణపురానికి చెందిన నాగళ్ల శివను టీటీడీసీ సమావేశ మందిరంలో కలెక్టర్ బుధవారం సత్కరించారు. తల్లిదండ్రులు దూరమై.. పోషణ బాధ్యతలు స్వీకరించిన తాతాఅమ్మమ్మ కూడా కన్నుమూయగా సామినేని ఫౌండేషన్, తానా ఫౌండేషన్ చేయూత, సామినేని రవి సహకారంతో ఉన్నత చదువుకు ఎంపికైన శివ అభినందనీయుడన్నారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్నేహలత, కేఎంసీ కమిషనర్ ఆదర్శ్ సురభి, అసిస్టెంట్ కలెక్టర్ రాధికాగుప్తా, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ, ఎన్నారై ఫౌండేషన్ బాధ్యులు బోనాల రామకృష్ణ, బండి నాగేశ్వరరావు, వాసిరెడ్డి అర్జున్‌రావు, బత్తుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను విమర్శిస్తే సహించేది లేదు



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ మహేష్

సత్తుపల్లి: సుదీర్ఘకాలం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్యతో ప్రయాణం చేసిన డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు ఇప్పుడు ఎమ్మెల్యేపై తప్పుడు విమర్శలు చేస్తే సహించేది లేదని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ హెచ్చరించారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ రాజకీయ ప్రయోజనాల కోసం ఎమ్మెల్యేపై బురదచల్లాలని చూడొద్దని సూచించారు. చేపల చెరువులో విషం పెట్టారనే తప్పుడు విమర్శలు చేసే బదులు నిరూపించాలని సూచించారు. ఇరువర్గాల గొడవలను ఆపాదించటం సరికాదన్నారు. ఈ సమావేశంలో ఆత్మకమిటీ చైర్మన్ వనమా వాసు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్.కే.రఫీతో పాటు అంకమ రాజు, కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఎస్.కే.చాంద్‌పాషా, నడ్డి ఆనందరావు, నర్సింహారావు, వల్లభనేని పవన్, అనిల్, వేములపల్లి మధు, శ్రీను, అప్పారావు, వేణు పాల్గొన్నారు.

పోరాటాలతోనే సమస్యలు పరిష్కారం

ఎర్రుపాలెం: పోరాటాలతోనే ప్రజాసమస్యలు పరిష్కారమవుతాయని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సీపీఎం మధిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ పాలడుగు భాస్కర్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని తహసీల్ ఎదుట సమస్యల పరిష్కారం కోరుతూ.. పలు గ్రామాల పేదలతో కలిసి సీఐటీయూ ధర్నా నిర్వహించారు. అనంతరం పలు గ్రామాల రోడ్డు విస్తరణ, రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి తదితర సమస్యలను పరిష్కరించకపోతే ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి వీరయ్య, సీఐటీయూ మండల కార్యదర్శి సంజీవరావు, నాయకులు కోటేశ్వరరావు, జోగయ్య, వెంకటేశ్వర్లు, హనుమంతరావు, సురేష్, నాగుల మీరా, రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేస్తున్న ప్రభుత్వాలు

కొణిజర్ల: ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను పాలక ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. బుధవారం కొణిజర్లలో సీపీఎం మండల కమిటీ సమావేశం రోషన్ బేగ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు బొంతు రాంబాబు, కొప్పుల కృష్ణయ్య, తాళ్లపల్లి కృష్ణ, మండల కార్యదర్శి కుటుంబరావు పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశం అభివృద్ధి

ఏన్కూరు: బీజేపీ పరిపాలనలోనే దేశం అభివృద్ధి సాధిస్తుందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు కొనేరు సత్యనారాయణ(చిన్ని) తెలిపారు. మండలంలోని గార్లఒడ్డు లక్ష్మీనర్సింహస్వామి దేవాలయాన్ని బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. బీజేపీ నాయకులు చిలుకూరి రమేష్, సతీష్ పాల్గొన్నారు.

ఏన్కూరు విద్యార్థికి ట్రిపుల్ ఐటీలో సీటు

ఏన్కూరు: ఏన్కూరు విద్యార్థి ట్రిపుల్ ఐటీలో సీటు సాధించాడు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న బానోత్ శివకు పది ఫలితాల్లో 9.5గ్రేడ్ సాధించాడు. ట్రిపుల్ ఐటీకి దరఖాస్తు చేసుకోగా ఎస్టీ విభాగంలో బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించాడు. దీంతో విద్యార్థిని ఎంఈఓ జయరాజు, ప్రధానోపాధ్యాయురాలు శైల అభినందించారు.

1నే పింఛన్ చెల్లించాలి

సత్తుపల్లిటౌన్: పెన్షనర్లకు ప్రతి నెల 1వ తేదీన పింఛన్ చెల్లించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి కల్యాణం నాగేశ్వరరావు, డివిజన్ అధ్యక్షుడు కె.వైకుంఠరావు అన్నారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్, రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సత్తుపల్లి డివిజన్ ఆధ్వర్యంలో బుధవారం సత్తుపల్లి తహసీల్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పెండింగ్‌లో ఉన్న డీఆర్‌లను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈపీఎస్ పెన్షనర్లకు ఆసరా పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ శ్రీనివాసరావుకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఎంఎస్ఆర్ శర్మ, జీవీఎస్ సాయి, వెంకటేశ్వర్లు, గంగాధర్‌రాజు, జాన్‌రెడ్డి, పద్మారావు, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

దాతల సహకారం తప్పనిసరి

మధిర: ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కోసం దాతల సహకారం తప్పనిసరి అని మాటూరు జెడ్పీ హైస్కూల్ హెచ్ఎం సాయి కృష్ణమాచార్యులు అన్నారు. ఈ పాఠశాలకు దెందుకూరు గ్రామానికి చెందిన ఎల్ఐసీ ఏజెంట్ రాయల అంజనీ ప్రసాద్ బుధవారం 3 వైట్ మార్కర్ బోర్డులు, 20 మార్కర్స్‌ను వితరణగా అందించారు. ఈ సందర్భంగా ఆయనను ఉపాధ్యాయులు అభినందించారు. ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, ప్రసాదరావు, ఆదాం, బావ్ సింగ్, లక్ష్మి పాల్గొన్నారు.

ఇద్దరిపై కేసు నమోదు

తల్లాడ: తన భర్త, అత్త వేధింపులకు గురి చేస్తున్నారని తల్లాడ పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఓ వివాహిత మహిళా ఫిర్యాదు చేశారు. తల్లాడ మండలం అంజనాపురం గ్రామానికి చెందిన పి.కృష్ణవేణికి కల్లూరు మండలం ఎర్రబోయినపల్లికి చెందిన పి.శివవీరభద్రరావుతో ఏడేళ్ల క్రితం వివాహమైంది. కృష్ణవేణికి పిల్లలు లేరని అత్త లక్ష్మీరాజ్యం, భర్త శివవీరభద్రావు వేదింపులకు పాల్పడి పుట్టింటికి వెళ్ల గొట్టారు. దీంతో కృష్ణవేని తల్లాడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా తన భర్త, అత్తపై ఎస్సై సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలి



కారేపల్లి: మాట్లాడుతున్న పిట్టల రవి

వైరారూరల్: దేశంలో బీజేపీ మతోన్మాద రాజకీయాలకు వ్యతిరేకంగా దేశ సమైక్యత కోసం సమరశీల పోరాటాలకు సమాయత్తం కావాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు పొన్నం వెంకటేశ్వరరావు పిలుపునిచ్చారు. మండలంలోని రెబ్బవరం గ్రామంలో బుధవారం రెండో రోజు నిర్వహించిన వర్ధమాన రాజకీయ శిక్షణ తరగతుల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం అందరూ ఏకతాటిపై వర్గపోరాటాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బుర్రి ప్రసాద్, బొంతు రాంబాబు, తోట నాగేశ్వరరావు, బాజోజు రమణ, తూము సుధాకర్, బాణాల శ్రీనివాసరావు, కిలారు శ్రీనివాసరావు, వెంకటనారాయణ, నాగరాజు పాల్గొన్నారు.

మాణిక్యారంలో ముగిసిన సీపీఎం శిక్షణ తరగతులు..

కారేపల్లి: మండలంలోని మాణిక్యారం గ్రామంలో నిర్వహిస్తున్న సీపీఎం రాజకీయ శిక్షణా తరగతులు బుధవారంతో ముగిశాయి. ఈ సందర్భంగా ప్రముఖ రాజకీయ విశ్లేషకుడు పిట్టల రవి మాట్లాడారు. బీజేపీ కమ్యునిస్టులు, మైనార్టీలను శత్రువులుగా భావిస్తుందన్నారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు నాగేశ్వరరావు, మండల కార్యదర్శి నరేందర్, నాయకులు రామారావు, సీతారాములు, మల్లయ్య, వెంకటేశ్వర్లు, పెంటయ్య, నాగయ్య, బ్రహ్మయ్య, నాగేశ్వరరావు, రామచంద్రయ్య, రమేష్, ధనమ్మ, సీతమ్మ, వరలక్ష్మి, మల్లమ్మ, అరుణ, కళావతి తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది నిరసన



చింతకాని పీహెచ్‌సీ వద్ద నిరసన తెలుపుతున్న వైద్య సిబ్బంది

మధిర/చింతకాని: ప్రభుత్వం వైద్య ఉద్యోగులు, ఫీల్డ్ స్టాఫ్‌కు బయోమెట్రిక్ ఫేస్‌యాప్ ద్వారా హాజరు విధానాన్ని ప్రవేశపెట్టడం సరికాదని వైద్య సిబ్బంది యూనియన్ నాయకులు సుబ్బలక్ష్మి, లంకా కొండయ్య, ఊటుకూరు భాస్కరరావు అన్నారు. మధిరలోని మాటూరు పేట, చింతకాని పీహెచ్‌సీల వద్ద వైద్య సిబ్బంది బుధవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బయోమెట్రిక్ విధానంతో ఉద్యోగులు, సిబ్బంది తీవ్ర మానసిక ఒత్తిడికి గురవుతారని, వెంటనే ప్రభుత్వం ఈ విధానాన్ని రద్దు చేయాలని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సందీప్, శివ, కిరణ్, రాజేశ్వరి, భారతి, నరేందర్, అరుణ, శ్రీనివాస్, చింతకాని పీహెచ్‌సీ సీహెచ్ఓ వీరేందర్, హెల్త్ సూపర్‌వైజర్స్ కృష్ణారావు, పండరీబాయి, రేచల్ రాణి, వైద్యసిబ్బంది రత్నకుమారి, రజిని, లలిత, నరసమ్మ, పద్మావతి, జాన్సీ, రూతుకుమారి, నాగమణి, సుధాకర్, ఉదయ్, సంధ్య, సైదులు, రమాదేవి, పద్మాభాయి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

'మధ్యాహ్న' కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ఏన్కూరు: ఎంఈఓ జయరాజుకు వినతిపత్రం అందజేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులు

చింతకాని/ఏన్కూరు: మధ్యాహ్న భోజన వర్కర్లకు కనీస వేతనాలు, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని సీఐటీయూ మండల కార్యదర్శి గడ్డం రమణ, సీఐటీయూ మండల కార్యదర్శి ఏర్పుల రాములు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులు చింతకాని, ఏన్కూరు మండల పరిషత్ కార్యాలయాల్లో ఎంపీడీఓ శ్రీనివాసరావుకు, ఎంఈఓ దుగ్గిరాల జయరాజ్‌కు బుధవారం సమ్మె నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ.. ఈ నెల 10 నుంచి మూడు రోజుల పాటు సమ్మె చేస్తున్నట్లు తెలిపారు. సమస్యలను పరిష్కరించకపోతే నిరవధిక సమ్మెను చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ సంఘం మండల కార్యదర్శి రాణి, కార్మికులు సువార్త, శేషమ్మ, రాధమ్మ, పద్మావతి, మాధవి, మంగమ్మ, నిర్మల, కమలమ్మ, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలి

ఎర్రుపాలెం: గర్భిణులు, తల్లులు విధిగా పౌష్టికాహారం తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరిత అన్నారు. మండలంలోని గుంటుపల్లిగోపవరం గ్రామంలో బుధవారం స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో అవగాహన కల్పించారు. అనంతరం పలువురు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాసరావు, సెక్రటరీ హరిత, అంగన్‌వాడీ టీచర్లు రాజేశ్వరి, వెంకమ్మ ఉన్నారు.

పేదలకు అండగా కాంగ్రెస్



సత్తుపల్లిరూరల్: కాంగ్రెస్ మేనిఫెస్టోను వివరిస్తున్న డాక్టర్ మట్టా దయానంద్

సత్తుపల్లిరూరల్/ఏన్కూరు: పేదలు, బడుగు, బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని ఆ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, టీపీసీసీ సభ్యుడు ధరావత్ రామ్మూర్తి నాయక్ అన్నారు. బుధవారం సత్తుపల్లి పట్టణంలోని పాత సెంటర్, రింగ్‌సెంటర్ ప్రాంతాలలోని హమాలీ కూలీలను కలుసుకొని కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను వివరించారు. ఏన్కూరు మండలంలో ఆయన పర్యటించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షురాలు ప్రభావతి రెడ్డిని, కాంగ్రెస్ యూత్ జోడో బూత్ జోడో మండల కోఆర్డినేటర్ భూక్యా రవిని సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇందిరమ్మ రాజ్యం సాధించేందుకు అందరు కాంగ్రెస్ పార్టీని బలపర్చాలన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి రోజు రోజుకీ ఆదరణ పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నారాయణ వరపు శ్రీనివాస్, మొరిసెట్టి సాంబశివరావు, ఎండీ కమల్‌పాషా, ఫాయాజ్ అలీ, ఇమ్మినేని ప్రసాద్, దొడ్డా శ్రీనివాసరావు, మానుకోట ప్రసాద్, నరుకుళ్ల అప్పారావు, ధనుంజయ్, ఆర్.శ్రీను, తాళ్లూరి నర్సింహారావు, ఉప్పెర్ల ఆనందప్రసాద్, నున్నా కృష్ణయ్య, అంజన్‌కుమార్, మాలోత్ నర్సింహారావు, సైదులు తదితరులు పాల్గొన్నారు.